## ఆస్తిపన్ను వంద శాతం వసూలు చేయాలి

- కరీంనగర్ నగర కమిషనర్ చాహత్ బాజ్‌పాయ్

కరీంనగర్ కార్పొరేషన్, సెప్టెంబర్ 3 : నగరపాలక సంస్థకు రావాల్సిన ఆస్తి పన్నులను వంద శాతం వసూలు చేసేందుకు అన్ని చర్యలూ తీసుకోవాలని నగర కమిషనర్ చాహత్ బాజ్‌పాయ్ ఆదేశించారు. నగరపాలక సంస్థ సమావేశ మందిరంలో మంగళవారం రెవెన్యూ విభాగం అధికారులు, సిబ్బందితో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బిల్ కలెక్టర్ వారీగా ఇచ్చిన డిమాండ్ ప్రకారం వంద శాతం ఆస్తిపన్నులను వసూలు చేయాలన్నారు. తమ డివిజన్ పరిధిలో ఉదయం 7 గంటలకే క్షేత్రస్థాయిలోకి వెళ్లాలని, డిసెంబర్‌లోగా వంద శాతం పూర్తి చేయాలన్నారు. రెవెన్యూ విభాగంలో కొత్తగా వచ్చిన బిల్ కలెక్టర్లకు, సిబ్బందికి ఆర్వోలు శిక్షణ ఇవ్వాలని ఆదేశించారు. రేకుర్తిలో మొదలుపెట్టిన అసెస్‌మెంట్స్ సర్వేను వారంరోజుల్లోగా పూర్తి చేయాలని, కొత్త అసెస్‌మెంట్స్‌పై తప్పక క్షేత్రస్థాయిలో పరిశీలించి ఆస్తి ప్రకారం కొలతలు తీసుకొని మెజర్‌మెంట్స్ వేయాలన్నారు. ప్రాపర్టీ కంటే తక్కువ కొలతలు చూపిన ఇంటి యజమానిపై 25 శాతం పెనాల్టీ విధానం తప్పక అమలు చేయాలని సూచించారు. తాను క్షేత్రస్థాయిలో పర్యటించినప్పుడు ప్రాపర్టీ కంటే తక్కువ కొలతలకు బిల్లు వసూలు చేసినట్టు బయటపడితే సంబంధిత ఆర్ఐ, బిల్ కలెక్టర్‌పై కఠినచర్యలు తప్పవని హెచ్చరించారు. నగరంలో కమర్షియల్ కాంప్లెక్స్ రీ అసెస్‌మెంట్ త్వరగా పూర్తి చేయాలని, మొండి బకాయిదారులకు నోటీసులు జారీ చేయాలని ఆదేశించారు. నగరపాలక సంస్థకు సంబంధించిన షాపుల కిరాయిలను వసూలు చేయడంతోపాటు టెండర్ కాని షాపులు ఉంటే వెంటనే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సమావేశంలో డిప్యూటీ కమిషనర్ స్వరూపరాణి, ఆర్వోలు ఆంజనేయులు, గణేశ్, ఆర్ఐలు, బిల్ కలెక్టర్లు పాల్గొన్నారు.

## ఉపాధి లేక యువకుడి బలవన్మరణం

రాంనగర్ సెప్టెంబర్ 3 : నగరంలోని ప్రశాంత్‌నగర్‌కు చెందిన ఓ యువకుడు ఉపాధి లేక మనస్తాపం చెంది ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. త్రీ టౌన్ పోలీసుల వివరాల ప్రకారం ప్రశాంత్‌నగర్‌కు చెందిన మహేశ్ గతంలో అంబులెన్స్ డ్రైవర్‌గా పనిచేసి కొన్ని రోజులుగా ఖాళీగా ఉంటున్నాడు. 15 రోజులుగా జ్వరంతో బాధపడుతూ ఎలాంటి పని చేయకపోవడంతో ఆర్థిక ఇబ్బందులు ఎక్కువయ్యాయి. దీంతో మనస్తాపం చెంది సోమవారం రాత్రి ఇంటికి వచ్చిన మహేశ్ ఉరేసుకున్నాడు. గమనించిన భార్య లావణ్య చికిత్స కోసం దవాఖానకు తరలించగా అప్పటికే మృతిచెందాడు. మహేశ్ సోదరుడు కిశోర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు త్రీ టౌన్ ఇన్‌స్పెక్టర్ జాన్‌రెడ్డి తెలిపారు.

## వరద బాధితులకు టీఎన్జీవోల చేయూత

కలెక్టరేట్/ కొత్తపల్లి, సెప్టెంబర్ 3: తెలంగాణ ఎంప్లాయీస్ జేఏసీ చైర్మన్ మారం జగదీశ్వర్, సెక్రటరీ జనరల్ ఏలూరి శ్రీనివాసరావు ఏకగ్రీవ తీర్మానం మేరకు రాష్ట్రంలో పనిచేస్తున్న ప్రతి ఉద్యోగికి సంబంధించి ఒకరోజు మూల వేతనం వరద సహాయ నిధికి అందివ్వనున్నట్లు టీఎన్జీవో జిల్లా అధ్యక్షుడు దారం శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. ఈ మేరకు హర్షం వ్యక్తం చేస్తూ మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా ఉద్యోగులకు కృతజ్ఞతలు తెలిపారు. టీఎన్జీవో నాయకులు, ఉద్యోగుల జేఏసీ తీసుకున్న నిర్ణయం వల్ల ప్రజల్లో ప్రభుత్వ ఉద్యోగులపై గౌరవం పెరుగుతుందని, దీనిపై ఎలాంటి వివాదం చేయవద్దని తెలంగాణ వాణిజ్య పనుల శాఖ నాన్ గెజిటెడ్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మొహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ అన్నారు.


వినాయక చవితి శుభాకాంక్షలతో...
సెప్టెంబర్ 7న బ్రహ్మాండమైన విడుదల



దేవి 70 ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
శ్రీలక్ష్మి & ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్
రాజధాని డీలక్స్ ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్
మల్లికార్జున 70 ఎంఎం ఎ/సి - కూకట్‌పల్లి

BOX OFFICE SHIVATHANDAVAME
నేడే చూడండి



సుదర్శన్ 35 ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
11.00,2.30,6.00,9.30
శ్రీలక్ష్మి & ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్ 10.50,2.30,5.50,9.45PM
సంగీత ఎ/సి - ఆర్.ఎ.పురం 11.00,2.30,6.15,9.30
శివశక్తి ఎ/సి - కాప్రా 11.15,2.30,6.15,9.30
శ్రీసాయిరామ్ - మల్కాజ్‌గిరి 11.15,2.30,6.15,10.00
ఈశ్వర్ ఎ/సి - అత్తాపూర్ 11.00,2.30,6.00,9.15



సెప్టెంబర్ 5న విడుదల

విమల్ 70 ఎంఎం ఎ/సి - బాలానగర్
64 Channel Dolby Atmos 4k Laser Projection Centrally Air Conditiond
సంధ్య 70 ఎంఎం ఎ/సి-ఆర్‌టిసి క్రాస్ రోడ్స్ | రాజధాని 70 ఎంఎం ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ | జగదాంబ 70 ఎంఎం ఎ/సి - ఘట్‌కేసర్
MYTHRI MOVIE DISTRIBUTORS LLP

వినాయక చవితి శుభాకాంక్షలతో...
సెప్టెంబర్ 6న బ్రహ్మాండమైన విడుదల



సంధ్య 35 ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND

నేడే చూడండి



దేవి 70 ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.15,2.30,6.00,9.30
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND



4వ వారం

సప్తగిరి 70 - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.00,2.00,6.00,9.00
MYTHRI MOVIE DISTRIBUTORS LLP